సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 05, డిసెంబర్ 2024 పేజీలు - 8

# ఈనెల 7న సిఎం రాక

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



ఈనెల 7న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం రానున్నందున రాష్ట్ర ముఖ్య మంత్రి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై ముందుగా ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, తదితర అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే ప్రదేశాలు, అక్కడ చేయవలసిన ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, తదితరు అంశాలపై చర్చించారు. తర్వాత నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలకు వెళ్లి వైద్య కళా శాల ప్రారంభానికి కావల సిన ఏర్పాట్లు, విద్యార్థుల తో ముఖ్యమంత్రి ముఖాముఖి, వైట్ కోట్ వేరింగ్ సెర్మనీ ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు. అనంతరం స్థానిక రైతుబజార్ వద్ద శంకుస్థాపన చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, మున్సిపల్ అభివృద్ధి పనుల శంకుస్థాపన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లు, డయాస్, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు, విఐపిలకు ఏర్పాట్లు, హెలిప్యాడ్ తదితర అంశాలను పరిశీలించారు. ఆ తర్వాత ఉదయ సముద్రం ఎత్తిపోతల కింద బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్లోకి డెలివరీ ఛానెల్ ద్వారా నీరు వదిలెందుకు చేసిన ఏర్పాట్లు, హెలిప్యాడ్, పైలాన్‌ను, అలాగే డెలివరీ ఛానల్ ద్వారా రిజర్వాయర్‌లోకి వచ్చే నీటి ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడే మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్

మిగతా 2లో

# వనదర్శిని కార్యక్రమంలో కలెక్టర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆంజనేయ అభయారణ్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అడవులు పెంచడం ద్వారా కలిగే లాభాలను అటవీ శాఖ అధికారులు వివరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కూడా మొక్కలను పెంచడం ద్వారా కలిగే లాభాలను చిన్నతనం నుండే నేర్చుకోవాలని భావితరాలకు శ్వాస వాయువును అందించేది అడవులు మాత్రమే అని తెలిపారు కృషి ఉంటే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో ముందుకు పోయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, ఏసిపిలు రమేష్, రవికిరణ్ రెడ్డి,జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజరాణి, డిపిఓ సునంద, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటన



కూలిపోయిన తొగర్రా బ్రిడ్జిని పరిశీలిస్తున్న బృందం సభ్యులు



కోదాడ మండలం తొగర్రాయలో ఇల్లు కూలిన బాధితులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం.

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాల వల్ల వచ్చిన వరదలతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం అధికారి ఏ.ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బుధవారం సందర్శించారు. కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ, చౌటపల్లి, మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్‌నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు, మఠంపల్లిలోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డలోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని, సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్‌లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు, ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు, ప్రాణా నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్, హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను

మిగతా 2లో

# మంత్రి వల్లనే నల్గొండ అభివృద్ధి

## గుమ్మల మోహన్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై ఎక్కడ మాట్లాడడానికైనా సిద్ధంగా ఉన్నట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయ సమీపంలో గల మున్సిపల్ పార్కులో లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అభివృద్ధి బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకుల కళ్ళకు కనిపించడం లేదని విమర్శించారు. నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఎవరు చేయలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో రోడ్లు, ట్రాన్స్‌ఫార్మర్లు,

మిగతా 2లో



### తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కొండపైన

# శ్రీ సుదర్శన నారసింహా హెూమము



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ సుదర్శన నారసింహా హెూమము నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం లోక

మిగతా 2లో

సూర్య



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సుంకె ప్రసాద్



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలో సాధువెల్లి గ్రామానికి చెందిన ఇంజ రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం సభ్యులను బుధవారం కాంగ్రెస్ నాయకుడు సుంకె ప్రసాద్ పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డొంకెన బాలరాజు గౌడ్, డొంకెన గణేష్, పాండు గౌడ్, శ్రీకాంత్ గౌడ్,కొంగరి నరహరి, కె.జ్ఞానేశ్వర్, రవి, కె.సిద్ధిరాజు, సంతోష్ రెడ్డి, సుధాకర్, వెంకట్ నర్సు, మల్లయ్య, గణేష్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న సిఎం రాక

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈనెల 7న జిల్లాకు రానున్నారని తెలిపారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లేముల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద బ్రాహ్మణ వెల్లెముల డెలివరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం దామరచర్ల మండలం వైటిపి ఎస్ యూనిట్ -2ను ప్రారంభించనున్నారని, అలాగే మెడికల్ కళాశాల ప్రారంభం, నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి అవసరమైన ముందస్తు సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అన్ని శాఖల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రాక కోసం అవసరమైన ఏర్పాట్లు అన్ని చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా బ్రాహ్మణ వెల్లేముల చేరుకుంటారని, ఆక్కడ కార్యక్రమం ముగిసిన తర్వాత వైటిపిఎస్ వెళతారని,ఆ తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం,ఇతర కార్యక్రమాలకు శంకుస్థాపన, ఎన్.జి.కళాశాల మైదానములో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఇందుకుగాను నల్గొండ జిల్లా పోలీస్ సిబ్బందిని, అధికారులను ఆయా కార్యక్రమాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నూటికి నూరు శాతం బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. అదనపు జె సి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఇరిగేషన్ సి ఈ అజయ్ కుమార్, ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు,నల్గొండ ఆర్డీవో అశోకె రెడ్డి,డి ఎస్‌పి.శివరాం రెడ్డి, రెవెన్యూ ,పోలీస్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వరద ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. నిపుణుల బృందంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి పవన్ స్వరూప్, సీనియర్ సైంటిస్ట్ శివ చిదంబరం, కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య, చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్, ఈఎన్సీ ఇరిగేషన్ అధికారి షేక్ ఇమామ్, పంచాయతీరాజ్ శాఖ నుండి ఎస్ఎం సుభాని, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్అధికారి రచన, అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా కోదాడ హుజూర్‌నగర్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు సూర్యనారాయణ, శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ హుజూర్‌నగర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రామకిషోర్, ఆర్ అండ్ బి డి పవన్, తాసిల్దార్‌లు వాజిద్, పద్మ, కే నాగేందర్ స్వామి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం బారిన పడిన విద్యార్థిని పరామర్శించిన బహుజన నాయకులు





దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం పీఏ.పల్లి మండలం దుగ్యాల మోడల్ స్కూల్‌లో నిన్నటి నుంచి ఫుడ్ పాయిజన్ వల్ల అనారోగ్య పరిస్థితి ఏర్పడి దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి విద్యార్థితో మాట్లాడారు. డాక్టర్‌తో కూడా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆస్పత్రి ఆవరణలో ఆర్డిఓ ఉండగా ఆర్డిఓని మోడల్ స్కూల్ విద్యార్థులపై వివరాలు తెలుసుకొని తక్షణమే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. మోడల్ స్కూల్లో సరైన మెనూ పాటించకుండా పౌష్టికి ఆహారం లోపం వల్ల పురుగు ఉన్నటువంటి స్టాక్ బియ్యం సమయపాలన భోజనం అందించకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురై అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుంది. నియోజకవర్గంలో అయినటువంటి అన్ని హాస్టల్లో సందర్శించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ పేద విద్యార్థులు చదువుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడడం వలన చదువుకు దూరమై పరిస్థితి నెలకొంటుంది. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ న్యాయం చేయాలి. చేయని యెడల పెద్ద ఎత్తున వందలాది మంది విద్యార్థులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్, ఆర్డిఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, బహుజన మేధావి డాక్టర్ రాజారావు, మాకం చంద్రమౌళి, లౌడియ భాష నాయక్, సత్యం పాల్గొన్నారు.

# మంత్రి వల్లనే నల్గొండ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

మెడికల్ కళాశాల, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ఎంజి యూనివర్సిటీ, రైల్వే ఫ్లై ఓవర్, నల్గొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లన్నీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆ పనులన్నీ ఇప్పుడు జరుగుతున్నాయని చెప్పారు. నియాకవర్గంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలకు కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్ అని స్పష్టం చేశారు. కనీస రాజకీయ అవగాహన లేని, అభివృద్ధి గురించి తెలియని వారు మంత్రిని విమర్శిస్తే నాయకులం అవుతామని కలలుగంటున్నారని ఎద్దేవ చేశారు. మాస్టర్ ప్లాన్ గురించి అవగాహన కనీస అవగాహన లేకుండా మాస్టర్ ప్లాన్ గురించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గత పదివేలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావాలంటే ఆ పార్టీ కండువా కప్పుకుంటేనే చెక్కులు వచ్చేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే నల్గొండ నియోజకవర్గంలో సుమారు రూ.3.50 కోట్లతో వెయ్యి మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అయ్యాయని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలో ఎప్పటికీ బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవడని స్పష్టం చేశారు. కౌన్సిలర్ కే పరిమితం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు శంకుస్థాపన చేసిందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీలో 216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ తన సొంత నిధులతో బడులు, కళాశాలలో నిర్మించడంతో పాటు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నాడని అన్నారు. ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ పట్టణంలో పర్యటించి కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎన్‌జి కళాశాలలో బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, చింతకుంట్ల రవీందర్ రెడ్డి పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## శ్రీ సుదర్శన నారసింహ హోమము

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణార్థం, రాష్ట్ర సుభిక్షానికి ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శ్రీ సుదర్శన నరసింహ హోమము చేసినట్టు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. సుదర్శన నరసింహ హోమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈఓ భాస్కర్ రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ఉత్సవాల్లో అర్థం ఏంటి

పాలక వీడు మండల కేంద్రంలో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో మహిళలకు బస్సు ఫ్రీ తప్ప ఇంకేం చేశారు. 6 గ్యారంటీల అమలు సంగతేంటి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యం మినహా ఎలాంటి హామీలను అమలు చేయలేదని సిపిఎం పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ 70% పూర్తయిందని మిగతాది ఎప్పుడు పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు అంతేకాకుండా వితంతువులకు వృద్ధాప్య లకు పింఛలను 4000 చేస్తామని హామీ ఇచ్చారని అది ఎప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు అంతేకాకుండా ఇంటర్ డిగ్రీ చదివిన వాళ్ళకి స్కూటీలు అందజేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని దానికి తోడు 57 సంవత్సరాలు ఉన్న మహిళలకు నెలలు 2500 రూపాయలు ఇస్తున్న ఇస్తామని ప్రకటించారని వ్యవసాయ కార్మిక కుటుంబాలకి సంవత్సరానికి 12,000 ఇస్తామని ప్రకటించారని ఇప్పటివరకు ఒక సంవత్సరం గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిన ప్రజలను మభ్యపెడుతున్నదని సిపిఎం పార్టీ ఇలాంటి విషయాల్లో సహించదని ఆయన పేర్కొన్నారు ఏం సాధించారని ఏడాది పనులు ప్రజాపాలన పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తూ ఉత్సవాలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు అర్థం చేసుకోండి అలివిగాని హామీలు ఇచ్చి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజా ఆగ్రహానికి గురైందో రేపు భవిష్యత్తులో కూడా మీరు ప్రజా ఆగ్రహాన్ని గురి కావాల్సి వస్తుంది దాని గమనించుకొని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి ముస్లిం నరసింహ రైతు సంఘం నాయకులు వడ్డీ సైదయ్య దిద్దగుంట్ల పురుషోత్తం రెడ్డి ఎర్రడ్ల మల్లారెడ్డి వ్యవసాయ కార్మికుల నాయకులు డివైఎఫ్ఐ నాయకులు నన్నెపంగా రమేష్ పాల్గొన్నారు.





# చికిత్స పొందుతూ మహిళ మృతి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన జింకల లింగమ్మ రోజువారీ కూలి పనుల నిమిత్తం హుజూర్‌నగర్‌కు వచ్చేదని, ఈ క్రమంలో ఈనెల 2వ తేదీన కూలీ పనికి వచ్చి సాయంత్రం తన స్వగ్రామానికి అదే గ్రామానికి చెందిన పారుపల్లి రమేష్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో రమేష్ అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడపటంతో లింగమ్మ బండి మీద నుండి పడటంతో ఆమె తలకు బలమైన గాయాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కావడంతో మృతి చెందిందని, మృతురాలు చిన్న కుమార్తె జింకల తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# ప్రజా పాలన ప్రజాయోత్సవాలలో పాల్గొన్న పురపాలక సంఘం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాలు సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం రోజు భువనగిరి పట్టణ 10 వ వార్డు, 26వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో లో స్థానిక కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సానిటేషన్ సిబ్బందితో వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను మట్టి కుప్పలను 13 ప్రాంతాలలో గుర్తించిన వాటిని తొలగించి పరిశుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ. సంవత్సర కాలంలోనే వేలాది ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ పేద మధ్యతరగతి కుటుంబాలలో ఆనందం వెలుగు నింపిన ఘనత ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదే. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేనిది కేవలం 10 నెలలలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసినారు. రైతులకు లక్ష రుణమాఫీ 18 వేల కోట్లతో మహిళలకు బస్సు ఫ్రీ. 500 రూపాయలకే గ్యాస్ 200 యూనిట్స్ వరకు కరెంటు ఫ్రీ, విద్యార్థుల వసతి గృహాలలో.కాస్మెటిక్ మెస్ చార్జీలు పెంచడం కావున కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని అన్నారు. వార్డ్ నోడల్ ఆఫీసర్ ప్రసాద్, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ మంజుల కి సానిటేషన్ వర్కర్స్ కు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, వార్డు అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా, బాలేశ్వర్, పిన్నింటి బలరాం రెడ్డి, పాలడుగు శేఖర్, క్రాంతి రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో 7 సెకండ్లకు పైగా కంపించిన భూమి

## ఇళ్లలో నుండి భయంతో బయటికి పరుగులు తీసిన ప్రజలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల బుధవారం ఉదయం ఏడు సెకండ్లకు పైగా భూమి కంపించింది. ఇండ్లలోని వస్తువులు ఊగుతూ ఉండడం చూసిన ప్రజలు భయంతో ఇళ్లలో నుంచి బయటికి పరుగులు తీశారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండల కేంద్రం లోని, పొనుగోడు రోడ్ ఎంబిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ సైదులు కుమారుడు, కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని, చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, సర్వారం పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్, మాజీ ఎంపీటీసీ లు కడెం వెంకట్ రెడ్డి, కడప ఇస్సాకు, మాజీ సర్పంచ్ ప్రసాద్, కల్లూరు మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు, సైదులు, నర్సయ్య మరియు బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, కుక్కనూరి గోవర్ధన్, గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్ ఇండియా అనే అంశంతో విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నియమా నిబంధనలకు అవగాహన కలిగించాలని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆంజనేయులు, యాదయ్య లు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలకు 18 సంవత్సరాల వరకు వాహనాలను ఇవ్వరాదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధలను పాటిస్తూ తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం రీజినల్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణం కన్నా విలువైనది ఏమీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపల్ శ్వేత, జోనల్ పిఈటి అయోధ్య, డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఓబిసి డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడిగా రవికుమార్

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణ ఓబీసీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడిగా పుప్పాల రవికుమార్ నియమిస్తూ బుధవారం పట్టణంలో ఓబీసీ డిపార్ట్‌మెంట్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శెట్టి రామచంద్రరావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పుప్పాల రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఓబీసీల అభివృద్ధి కోసం తన శక్తి మేర పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ దేవాలయ చైర్మన్ ఇరిగెల పొలిరెడ్డి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, నాయకులు కొట్టు శేఖర్, ఏపూరి సందీప్, నందిగామ కరుణాకర్, ముడెం సాయికిరణ్ రెడ్డి, కీర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

# సత్యనారాయణ కుటుంబీకులను పరామర్శించిన గుజ్జ యుగంధర్ రావు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో బుధవారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, రాములు గౌడ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న గౌడ్, ఉప్పుల నాగమల్లు, తిరుపతి పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా మందడి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మునుగోటి అంజయ్య ఏకగ్రీవ ఎన్నిక



అధ్యక్షులు మందడి లక్ష్మారెడ్డి



ప్రధాన కార్యదర్శి ఎం.అంజయ్య

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారము టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మందడి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మునుగోటి అంజయ్య, ఉపాధ్యక్షులు కె.శ్రీధర్, కె.సంధ్యారాణి, కోశాధికారి శంభు లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కేబీవి మేరీ, కె.మనోహర్, షాహిద్దీన్సీసాబేగం, లలితా కుమారి, జగదీష్, ఆడిట్ కన్వీనర్ నరసయ్య, వాయిస్ ఆఫ్ తెలంగాణ అనురాగ్ కుమార్, మహిళా కన్వీనర్ కమలాదేవి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసులు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ శ్రీహరి, అకాడమిక్ కన్వీనర్ కళావతి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మేకల ప్రమోద్ రెడ్డి

## – తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలో అత్యధిక మెజారిటీతో 18900 ఓట్లతో గెలుపు

మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని వెలగల గూడెం గ్రామానికి చెందిన మేకల ప్రమోద్ రెడ్డి ఎన్నికయ్యారు. గత సెప్టెంబర్ నెలలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు ఆన్లైన్ లో నిర్వహించారు. బుదవారం ఢిల్లీలోని పార్టీ ఎన్నికల విభాగం ఫలితాలను ప్రకటించారు.కోమటి రెడ్డి బ్రదర్స్ ప్రధాన అనుచరుడు గా గుర్తింపు పొందిన మేకల ప్రమోద్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం లోని 32 జిల్లాలో అత్యధిక మెజారిటీతో 18900 ఓట్లతో గెలుపపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బారి యెత్తున బాణ సంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.మండల వ్యాప్తంగా పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలకు ఉన్నంత శక్తి విశ్వంలో ఎవరికి లేదు

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## – మీఅందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది

## – మునుగోడులో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు






మునుగోడు, మేజర్‌న్యూస్ : మహిళలకు ఉన్నంత శక్తి విశ్వంలో ఎవరికి లేదనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో గ్రామీణాభివృద్ధి సంస్థ – సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా – విజయోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ పిల్లలు ప్రాణాలు వదులుకుంటుంటే చలించి సోనియమ్మ తల్లి తెలంగాణ ఇచ్చింది అన్నారు. పేద ప్రజలు, మహిళలు,బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అన్నారు. కానీ 10 సంవత్సరాలలో ఎవరి బతుకులు బాగుపడలేదనీ విమర్శించారు. మీ అందరి ఆశీర్వాదంతోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని తెలిపారు. మీకు అండగా ఉండాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం స్పష్టం చేశారు. అనంతరం మునుగోడు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 1692 మహిళా సంఘాలకు 15 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజి రుణాలు అందజేశారు.ఆరు మండలాలలోని 1184 మహిళా స్వయం సహాయక సంఘాలకు 46 లక్షల 72 వేల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. ఆరు మండలాల్లోని 816 మహిళా సంఘాలకు 17 కోట్ల 32 లక్షల రుణాలను ప్రభుత్వం తరపున అందజేసినారు.అంతకన్నా ముందు మండలంలోని బీరెల్లి గూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. పులిపల్పుల గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం మరియు తన సొంత ఖర్చులతో డిజిటల్ క్లాస్ కోసం మెట్రియల్‌ను అందజేశారు. కొరటికల్ గ్రామంలో 2 కోట్ల 30 లక్షల వ్యయంతో 33/11 నూతన సబ్ స్టేషన్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి, డీఅర్డీఏ పిడి వై.శేఖర్ రెడ్డి, మునుగోడు ఏపీఎమ్ దాసరి మైసేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోటీ నారాయణ, నాయకులు మందుల బీరప్ప, యువజన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి,పాల్వాయి జితేందర్ రెడ్డి, బోయపర్తీ ప్రసాద్, పులిపాల్పుల గ్రామ పంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్, వెలుగు సీసీ లు పాలకుర్తి అంజయ్య శిలువేరు శ్రీనివాస్,తంభాల శంకర్ ఆయా గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా నిరసన ర్యాలీ

## – కస్తూరి లక్ష్మీనారాయణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : హిందూ ఐక్యవేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నేడు బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావం తెలుపుతూ బంగ్లాదేశ్ హిందువులపై దాడులకు నిరసనగా స్థానిక సావర్కర్ చౌరస్తా నుంచి ప్రధాన రోడ్డు గుండా ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది ర్యాలీలో పెద్ద ఎత్తున వివిధ కుల సంఘాలు హిందూ సంఘాలు భజన బృందాలు మహిళలు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీ కస్తూరి లక్ష్మీనారాయణ బంగ్లాదేశ్లో హిందువులను కాపాడ డానికి ఐక్యరాజ్యసమితి వెంటనే చొరవ తీసుకోవాలని అలాగే భారత ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకొని బంగ్లాదేశ్ ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని బంగ్లాదేశ్ హిందువులను కాపాడలేకపోతున్న యూనిస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత్‌లో ఉన్న హిందువులంతా బంగ్లా హిందువుల కోసం సంఘీభావం తెలుపుతూ వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుల బాధం ప్రకాష్ జీ హిందూ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కాలేరు లక్ష్మణ్ విశ్వరూప గురు స్వామి చెన్నా మహేష్ గురుస్వామి ఉపెందర్ గురుస్వామి చింత బాలయ్య హార్ట్ అఫ్ లివింగ్ విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ కార్యవాహ తాడెం పాండు, ఆర్యవైశ్య సంఘల నాయకులు వివిధ వ్యాపార వర్గాలు కౌన్సిలర్లు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్ బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పోతంశెట్టి రవీందర్ రత్నపురం బలరాం చందా మహేందర్ మాయ దశరథ కార్యదర్శి సుక్కల శ్రీశైలం కోశాధికారి చామ రవీందర్ మాతృశక్తి జిల్లా సంయోజక అరుణ జ్యోతి విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షురాలు కొంగరి లావణ్య ఆర్యవైశ్య మహిళా నాయకులు హిందూ సంఘాలు జిల్లా ముఖ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇదిగో ప్రజా నాయకుడు పోతంశెట్టి

భువనగిరి మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో 2024 భాగంగా భువనగిరి మున్సిపాలిటీ పట్టణంలోని 26, 22, 4 10లలో చైర్‌పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ముందుండి చెత్త చెదారమును తట్టలో ఎత్తి పారిశుధ్య వాహనంలో పారబోసినారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బోనగిరి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, వార్డు నోడల్ అధికారులు, వార్డు సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణగిరిలో 3000 మంది భక్తులకు అన్న ప్రసాదము



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. రోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయ మానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నయనానంద కరముగా తిలకించి తన్మయులైనారు. ఉదయం 10:30 నుండి 12:00 వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 21 అడుగుల ఎత్తు గల అఖండ వైకుంఠ నారాయణ మోక్ష దీపారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనుచున్నారు. సాయంత్రం 6:30కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలంలోని దండు మల్కాపురం గ్రామం నందు ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ప్రజా పాలన ప్రజా విద్యుత్ సందర్భంగా అమ్మవారికి అభిషేకంలో ప్రత్యేక కుంకుమార్చన సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సుభిక్షంగా సుఖ సంతోషాలతో జీవించాలని పూజా కార్యక్రమలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోదేవాలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం

## - పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తాం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం ఏ.ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బుధవారం సందర్శించారు. కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ, చౌటపల్లి, మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు, మఠంపల్లిలోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డలోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ నెలలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు, ప్రాణానష్టం,ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, అగ్రికల్చర్, హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్ కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య, చీఫ్ సైంటిస్ట్ కె.విజయ కుమార్, ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్, పంచాయతీ రాజ్ ఎస్ఎం సుభాని,అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రచన, అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆర్అండ్‌బి ఈ సీతారామయ్య, హుజూర్ నగర్, కోదాడ ఆర్డీవోలు శ్రీనివాస్‌లు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ రామకిషోర్, ఆర్అండ్‌బి డి.పవన్, హుజూర్‌నగర్ తాసిల్దార్ నాగార్జున రెడ్డి తాసిల్దార్ పద్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తేమ శాతం పేరుతో కేజీ పత్తిని కట్ చేసిన

# మిల్లును సీజ్ చేయిస్తా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు
- కొంపల్లి కాటన్ మిల్లును తనిఖీ చేసిన ఎమ్మెల్యే




మునుగోడు, మేజర్‌న్యూస్ : తేమ శాతం పేరుతో కేజీ పత్తిని కట్ చేసిన మిల్లును సీజ్ చేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీసీఐ మరియు మిల్లు యాజమాన్యాన్ని హెచ్చరించారు. తేమ శాతం పేరుతో పత్తి రైతులను ఇబ్బందులుకు గురి చేయడంతో మంగళవారం పత్తి మిల్లు ముందు రైతులు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం కొంపెల్లిలోని జేబి కాటన్ మిల్లును తనిఖీ చేశారు.సీసీఐ అధికారులు, మిల్లు యాజమాన్యంతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామంటే రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. అక్కడే ఉన్న రైతులు సీసీఐ మిల్లు యాజమాన్యం చాలా ఇబ్బందులు పెడుతున్నారంటూ ఎమ్మెల్యే దృష్టికి స్థానిక రైతులు తెలుపడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని నాలుగైదు రోజులు దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. తేమశాతం విషయంలో సీసీఐ అధికారులు ఉపయోగించే మిషన్లపై అనుమానాలు వస్తున్నాయని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో ట్రాక్టర్లు వచ్చిన వెంటనే తేమ శాతాన్ని చెక్ చేయాలని సీసీఐ అధికారులకు సూచించారు. వచ్చిన ట్రాక్టర్‌ను వచ్చినట్టే దిగుమతి చేసుకుని రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, జాల వెంకటేశ్వర్లు,మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, జాల మణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్

బీబీనగర్,మేజర్,న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,తమిళనాడు గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ అన్నారు.బుధవారం రోశయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ రోశయ్య నిరంతరం ప్రజల అభ్యున్నతికి పాటుపడేవారని కొనియాడారు. ఎమ్మెల్సీగా,ఎమ్మెల్యేగా,మంత్రిగా,ముఖ్యమంత్రిగా,గవర్నర్‌గా అనేక హోదాల్లో ఆయన సేవలు అందించారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి నోముల నవీన్,ఆర్యవైశ్య సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం

## సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం లాంటిది అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్‌లో జరుగుతున్న తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో కళాకారుల పాత్ర ఎంతో మహోన్నతమైనదని, భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలోను తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోను కవులు కళాకారులు రచయితలు పోషించిన పాత్ర అద్వితీయ మైనదని ఆయన అన్నారు. నేడు రాజకీయాలకు మతం రంగు పూసి ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం జరుపు కుంటున్న వారి నిజ స్వరూపాన్ని కళాకారులు బట్ట బయలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షుడు జంపాల మల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బి జగన్ సహాయ కార్యదర్శి కే ఉప్పలయ్య తొట్ల ప్రభాకర్ కమ్మంపాటి రాము, ఎడెల్లి శ్రీకాంత్, అరుణ, చెన్నకేశవులు రవి, ఖమ్మం పాటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో హుండీల లెక్కింపు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలో గల శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయం నందు ఇటీవల జరిగిన కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా కార్తీకమాస హుండీల లెక్కింపును బుధవారం మిర్యాలగూడ డివిజన్ దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ ఏడుకొండలు సమక్షంలో లెక్కించడం జరిగింది. హుండీల లెక్కింపు ద్వారా రూ.71,449 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కీతా మల్లికార్జున్ కంచర్ల అరవింద్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,చిన్నం సురేష్, బలుపునూరి క్రాంతిరెడ్డి,ఆలయ సిబ్బంది కొండారెడ్డి, గోవిందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి, అర్చకులు రెంటాల రవిశర్మ పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 35 సంఘాలకు మంజూరైన రెండు కోట్ల 85 లక్షల రూపాయల చెక్కులను బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవి, వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు అందజేశారు. మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



సూర్య


# మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగముగా నందికొండ పురపాలక సంఘం నందు విధులు నిర్వర్తిస్తున్న పారిశ్యుద్ధ్య సిబ్బందికీ బుధవారం స్థానిక కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్‌లో 10.30 గం.లకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయడమైనది. ఈ యొక్క పరీక్షలు కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరిఇండెంట్ డాక్టర్ భానుప్రసాద్ నాయక్, చక్రవర్తి, డాక్టర్ అవని, పాలిన నర్సింగ్ సూపర్డెంట్, హాస్పిటల్ సిబంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు జరిగినాయి. ఈ కార్యక్రమములో నందికొండ పురపాలక సంఘ కార్యాలయ కమీషనర్ డి.శ్రీను, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో

# చైర్మన్‌కు ఘన సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తీగల గిరిధర్ రెడ్డిని బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కట్టపోలోజు వెంకన్న చారి,ఉపాధ్యక్షుడు జూలూరు నాగాచారి,కోశాధికారి శివకోటి సోమేశ్వర్,జూలూరి కేశవాచారి, రాగి బ్రహ్మాచారి, బాణాల రఘు, వెంకటాచారి,నాగాచారి,సోమేశ్, శంకర్, మురళి, ఉపేంద్ర చారి, సోమాచారి, శంకర్,సోమాచారి, రామ్ బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పసుల అశోక్ యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల విధానంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బీసీ విద్యార్థి యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ పోటీ చేశారు. ఎన్నికల నిర్వహణ జరిగి మూడు, నాలుగు మాసాలు గడిచింది కాగా బుధవారం విడుదల చేసిన ఫలితాలలో పసుల అశోక్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు, అశోక్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్లయ్య అంత్యక్రియల కోసం 10వేల ఆర్థిక సహాయం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి, మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన తాటికొండ మల్లయ్య చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు నిరుపేదకుటుంబానికి చెందిన వారుకావడంతో గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్న శాశా ప్రాపర్టీ ఎం డి ఈశ్వర్ రెడ్డి మృతుని కుటుంబానికి అంత్యక్రియల కోసం10వేల రూపాయల ఆర్థిక సహాయం గ్రామస్థుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గు మధుసూదన్ రెడ్డి, బూర్గు ఉపేందర్ రెడ్డి, గుజ్జుక బాలకృష్ణ, నాగాయపల్లి శివరాములు, మాజీ సర్పంచ్ పల్లె కిష్టయ్య, గడ్డమీది బాలకృష్ణ, జంగ అంజి రెడ్డి, గుజ్జుక మహేష్, జంగ నరేందర్ రెడ్డి, పాలకోరు మహేందర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఈనెల 15 తేదీన

### చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న

# జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

### – సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15వ తేదీన నిర్వహిస్తున్న " జన జాతర బహిరంగ సభను " ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ సభ " పోస్టర్ "ను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం కార్మిక కర్షక వ్యవసాయ కూలీల వృత్తిదారుల సమస్యలపైన అనేక ఉద్యమాలు నిర్వహించి వారి హక్కుల కోసం వారికి అండగా నిలిచిందని అన్నారు. చీమల కొండూరు ప్రాంతంలో సాగునీరు లేక రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన పంట అయిన పత్తిని పండిస్తే మద్దతు ధర మార్కెట్ లేక పెట్టిన పెట్టుబడులే ఎల్లక అప్పుల పాలతో అనేక అవస్థలు ఎల్లతీస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బస్వాపురం ప్రాజెక్టు ద్వారా రాయగిరి చెరువును నింపి రాయగిరి చెరువు నుండి ఈ ప్రాంతానికి కాలువ ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పత్తి మార్కెట్‌ను కూడా ఈ ప్రాంత గ్రామాల మధ్య ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న జిల్లా మహాసభలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు తీసుకోబోతున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం ప్రజలందరూ సహకారం అందించాలని కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి బోడా ఆంజనేయులు, సిపిఎం నాయకులు రావుల కిష్టయ్య, మంగ బుచ్చయ్య, ఏగ్గె కొమరయ్య, పల్లెర్ల సంజీవ, జిడికపల్లి బుచ్చయ్య, రావుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి

### ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలని స్థానిక ఎంపిటిఓ ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ సన్నాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,..ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని ఆమె కోరారు.గ్రామ స్థాయిలో ఈనెల 7 నుండి 8వ తేదీ వరకు నిర్వహించి ఇందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను 10,11,12 వ తేదీల్లో మండల స్థాయి తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ ఆవరణలో ఆడించి అందులో నైపుణ్యం కనబరచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఫుట్బాల్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, కబడ్డీ సీనియర్స్ మెన్స్ అండ్ ఉమెన్స్, కోకో సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, వాలీబాల్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ అండర్ 18 అథ్లెటిక్స్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్, ట్రై అదాలిన్ కిడ్స్, జావెలిన్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్, వయస్సు 14 నుండి 20 సంవత్సరాలు, సీనియర్ మేన్స్ అండ్ ఉమెన్స్ ఓపెన్ కేటగిరి 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్ షాట్ ,పుట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు. https://cmcup2024 telangana. govin అని ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ఎంఈఓ మాలతి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, రమేష్ రెడ్డి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి, పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్: ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్యాడి ప్రొక్యూర్మెంట్ ఇంచార్జ్, ఆడిటర్ జూనియర్ ఇన్స్పెక్టర్ ఏ.సంధ్యారాణి సూచించారు. బుధవారం మండలంలోని లింగగిరి పిఏసియస్ ఆద్వర్యంలో శ్రీనివాసపురం గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తీసుకు వచ్చిన ధాన్యంలో తాలు ఉంటే ధాన్యం తూర్పార పట్టాలని, తేమ శాతాన్ని గుర్తించాలన్నారు.17 శాతం కంటే తేమ ఎక్కువగా ఉంటే కల్లములో ధాన్యాన్ని ఆరబెట్టించి, తేమశాతం తగ్గిన తరువాత కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సెక్రటరీ జనార్దన్, సిబ్బంది సత్యనారాయణ, ఎల్లేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

## బహుజన మేధావి డాక్టర్ ఏకల రాజారావు

## మోడల్ స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం పీఏ పల్లి మండలం దుగ్యాల మోడల్ స్కూల్‌లో నిన్నటి నుంచి ఫుడ్ పాయిజన్ వల్ల అనారోగ్య పరిస్థితి ఏర్పడి దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు విద్యార్థిని కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి విద్యార్థితో మాట్లాడారు. డాక్టర్‌తో కూడా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆస్పత్రి ఆవరణలో ఆర్డీఓ ఉండగా ఆర్డీఓ ని మోడల్ స్కూల్ విద్యార్థులపై వివరాలు తెలుసుకొని తక్షణమే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. మోడల్ స్కూల్లో సరైన మెనూ పాటించకుండా పౌష్టికి ఆహారం లోపం వల్ల పురుగు ఉన్నటువంటి స్టాక్ బియ్యం సమయపాలన భోజనం అందించకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురై అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుంది. నియోజకవర్గంలో అయినటువంటి అన్ని హాస్టల్లో సందర్శించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ పేద విద్యార్థులు చదువుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడడం వలన చదువుకు దూరమై పరిస్థితి నెలకొంటుంది. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ న్యాయం చేయాలి. చేయని యెడల పెద్ద ఎత్తున వందలాది మంది విద్యార్థులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్, ఆర్డిఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చోల్లేటి భాస్కరాచారి, బహుజన మేధావి, మాకం చంద్రమౌళి, లౌడియ భాష నాయక్, ముసిని సత్యం పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో టెండర్ కం వేలం



కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మా ఆలయంలో బుధవారం వివిధ వస్తువుల విక్రయాలకు ఆలయ అధికారులు టెండర్ కం వేలం నిర్వహించారు. లడ్డు పులిహోర అమ్మకాలకు రూ.11,85 లక్షలకు పర్వతగిరి గ్రామానికి చెందిన నెలుగుందరాశి కృష్ణంరాజు వేలం పాడి పాటను దక్కించుకున్నారు.అమ్మవారి వద్ద ఫోటోలు తీయుటకు రూ.63 వేలకు వేలంను ధర్వేశిపురం గ్రామానికి చెందిన జినుకుంట్ల పూర్ణచందు దక్కించుకున్నారు. మిగిలిన కొబ్బరికాయలు, కిరాణం,గాజులు సరైన వేలం రానందున వాయిద వేస్తున్నట్లు ఆలయ అధికారులు వివరించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో జయరామయ్య, ఎండోమెంట్ ఇన్‌ప్వాక్టర్ నిఖిల్,సీనియర్ అస్టేంట్ జినుకుంట్ల చంద్రయ్య, నాగేశ్వరావు, జూనియర్ అస్టేంట్‌లు రాజయ్య, ఉపేందర్‌రెడ్డి, అంజనేయులు, నాగరాజు, మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, సిబ్బంది చెనగాని శ్రీకర్, మర్రి నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# చక్కటి చేతిరాతను అలవరుచుకోవాలి

## ఎంఈవో పద్మ

కనగల్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు చక్కటి చేతిరాతను అలవరుచుకుని పరీక్షల్లో మంచి మార్కులను పొందాలని ఎంఈవో వి.పద్మ అన్నారు.మండలంలోని



చినమాదారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే స్కూల్లో విధులు నిర్వహిస్తున్న కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి(ఆంగ్ల) ఉపాధ్యాయులు చేతిరాత పుస్తకాలను ఉచితంగా అందజేసారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రోజు వారిగా పుస్తకాల్లో ప్రాక్టిసు చేసి అందమైన చేతి రాతను అలవరుచుకోవాలని ఆమే విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల



కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని మారేపల్లిగౌరారం గ్రామానికి చెందిన బీరేల్లి నాగరాజు లావణ్య దంపతుల సాయితి, రేవంత్ కుమారుల పట్టువస్త్రాలంకరణ మహోత్సవంను దర్వేశిపురం స్టేజీ వద్ద ఓ ప్రవేటు పక్షణ్ హాల్‌లో నిర్వహించారు. ఈ మహోత్సవంను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఆయన వెంకట నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి రాంచంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షుడు ఐతగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనూ, నాగేష్, మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, నాయకులు బోనగిరి దేవేదంర్, నక్క తిరుపతి, శివ, దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# పేది విద్యార్థినికి భారత్ వికాస్ పరిషత్ చేయూత

సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ : భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్‌శాఖ ఆధ్వర్యంలో నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సుర్వి దేవికి భారత్ వికాస్ పరిషత్ దక్షిణ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్రకృష్ణ , డిప్యూటీ తహశీల్ధార్ మమత చేతుల మీదిగా లాప్ టాప్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ సేద విద్యార్థులకు అండగా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్‌శాఖ అధ్యక్షులు చికూరి వెంకటేశం, శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, సేవా కన్వీనర్ వెంకటేష్,. గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

బీబీనగర్,మేజర్,న్యూస్ః అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొల్లపూర్‌లోని మచ్చినేనిపల్లి గ్రామానికి చెందిన మరియమ్మ అనే మహిళ జీవనోపాధి కోసం చిన్నరావులపల్లి గ్రామంలో కొద్ది రోజులుగా గొర్ల ఫాంలో పనిచేస్తుంది. మరియమ్మకు భర్తకు కుటుంబ విషయంలో గొడవలు జరిగాయి.మరియమ్మ గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడింది.ఇట్టి విషయంలో 30.11.2024న మరియమ్మ తప్పిపోయినటుగా గొర్ల ఫారం అద్దెకు తీసుకున్న కటికనేని విష్ణువర్ధన్‌రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు అయింది.పోలీసు సిబ్బంది మరియమ్మ కోసం గాలింపు చర్యలు చేపట్టగా గొర్ల ఫాంలో అనుమానాస్పద స్థితిలో మరియమ్మ మృతదే హం లభ్యమైందని,ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## 7న రాష్ట్ర వ్యాప్త

# ఆటో బంద్‌ను జయప్రదం చేయండి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆటో డ్రైవర్లకు నెలకు రూ.10,000/- ఇవ్వాలి, ఆత్మ హత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు 10లక్షలు ఇవ్వాలి, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే భరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 7న ఒకరోజు జరిగే రాష్ట్ర వ్యాప్త ఆటో, క్యాబ్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం ఈనెల 7వ తేదీన జరిగే ఆటో బందును జయప్రదం చేయాలని భువనగిరిలో రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సంబంధించిన గోడ పత్రికలను ఆటో కార్మికులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చి నేటికీ సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటికీ ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని ఆయన అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతి నెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10 వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ఈనెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బంద్‌ను యాదాద్రి భువనగిరి జిల్లాలో జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షలు గనబోయిన వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు తారాల ఉపేందర్, ఎడ్ల నరేష్, కొత్త కృష్ణ, మర్రి శివ, నాగరాజు, రమేష్, మాటూరి శ్రీను, ఎండీ చాంద్, బాలు, కుమార్, సాయి, శ్రీను, రాములు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీల మోసపూరిత హామీలకు నిరసనగా బిజెపి బైక్ ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ 6 గ్యారెంటీల మోసపూరితమైన హామీలకు నిరసనగా బిజెపి స్టేట్ పార్టీ పిలుపు మేరకు బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి ,పిల్లాయిపల్లి ,జగత్ పల్లి ,పెద్దగూడెం, జూలూరు, జలాల్‌పురం, మెహర్‌నగర్, భీమనపల్లి గ్రామాలలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్ అధ్యక్షతన బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేష్, నాయకులు కొంతం శివశంకర్, పల్లె కాడి బసవయ్య,తోటకూరి మనీష్ యాదవ్, శివ, సాయి, కళ్యాణ్, నవీన్, ఆవుల మచ్చేందర్,కృష్ణారెడ్డి, నవీన్, నరసింహ, రాజు,డి.జంగయ్య,విజయ్ ,మేకల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో విద్యా రంగానికే పెద్ద పీట

## - విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - ఎమ్మెల్యే బాలునాయక్







దేవరకొండ నియోజకవర్గం పిఏ పల్లి మండల పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. పి.ఏ.పల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజనింగ్‌కు గురికాలేదని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. విద్యార్థులకు కడుపునొప్పి రావడంతో అస్వస్థతకు గురికాగా నిన్న రాత్రి దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారన్నారు. వైద్యాధికారులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారని అన్నారు. గత మూడు రోజులుగా సరైన ఆహారం తీసుకోకపోవడంతో విద్యార్థులు డీ హైడ్రేషన్‌కు గురయ్యారు అని అన్నారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు అని అన్నారు. అనంతరం వైద్యం పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని, మౌలిక సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సీజనల్ జ్వరాల దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బాలునాయక్. నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం తీసుకోవడం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజి ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, పిఏ.పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాప నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఘనపురం మాజీ పరమేశ్వర్ యాదవ్, అంగడి పేట మాజీ సర్పంచ్ వంగాల వెంకట్ రెడ్డి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, మకట్ లాల్, ఆర్డీవో రమణా రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ, హాస్పిటల్ సూపరిడెంట్ మంగ్తనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

## మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి



తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఎమ్మెల్యే జైవీర్ ఆదేశానుసారంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే జయ వీర్ సొంత ఖర్చులతో దుప్పట్లను మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఇదేవిధంగా ఎమ్మెల్యే ఈ మండలాల్లోని పలు గ్రామాలలో అభివృద్ధికి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు భగవాన్ నాయక్, బ్రహ్మానందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, బ్రహ్మానందరెడ్డి, యువజన కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు బాలు నాయక్, వెంకన్న, శ్రవణ్ కుమార్ రెడ్డి, బద్రి నాయక్, పాపిరెడ్డి, పాండు నాయక్, అనుముల అంజి, పగడాల సైదులు, హరి నాయక్, పాండురంగ, శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు, బీలునాయక్, సర్దార్ నాయక్, కృష్ణ, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

# రిలే నిరాహార దీక్షలు

### రాంబాబు శ్రీనివాస్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 5 డిమాండ్స్, నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, భూమి ఇల్లులి5 అంశాల ప్రజలకు అందించాలని, కలెక్టరేట్ ఎదుట మూడవరోజు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, తలారి రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకి 90 శాతం ప్రజలైన బీసీ ఎస్టీ ప్రజలు నాణ్యమైన, విద్య, లేక ఆధునిక వసతులతో కూడిన వైద్యం లేక, ఏ విధంగా అర్హత బట్టి తీసుకోవడానికి పని లేక నిరుపేదలుగా ఎంతో మంది రోడ్లమీద తిరుగుతున్నారు. 200 గజాలతో నాలుగు గదుల నిర్మాణం లేని వారు భూమిలేని వారు అనేక వేల కుటుంబాలు దుర్భర పరిస్థితిలో జీవిస్తున్నారు. దీనికి కారణం ఇప్పుడు పరిపాలిస్తున్నటువంటి అగ్రవర్ణ పాలకులు ఈ ఐదు డిమాండ్స్ అందించకపోవడం ద్వారానే పేదరికం ఇంకా కొనసాగుతోంది. ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఈ ఐదు డిమాండ్స్ నెరవేర్చి ప్రజలలో సంపూర్ణ మార్పును తీసుకురావాలని సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా మార్పు తీసుకురావాలని మాట్లాడారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి పేద ప్రజలకి ఈ ఐదు డిమాండ్స్ నెరవేర్చాలని నెరవేర్చని పక్షంలో ఈరోజు కొనసాగుతున్న రేలే నిరాహార దీక్షల్ని అనేక దశలుగా మార్చుకునే ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని తెలిపారు. జిల్లా కోకన్వీనర్స్, కృష్ణ యాదవ్, శంకర్, గిరి, జిల్లా కమిటీ సభ్యులు వినోద్ మన నాయకులులిసుధాకర్ వినోద్, లింగస్వామి పరమేష్ లివెంకటేశ్వర్లు, సైదులు, గిరి, రాము, శంకర్, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. బియ్యంలో ఎలాంటి పురుగులు లేకుండా చూసుకోవాలని, ఏ రోజుకు ఆ రోజు తాజా కూరగాయలు తీసుకువచ్చి పిల్లలకు వండి పెట్టాలని, వంటశాలను పరి శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. భోజనాలు వండిన తర్వాత ఒక ఉపాధ్యాయుడు ఆ భోజనాన్ని తిని పరిశీలించిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. మంచినీరు కూడా కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, ఉపాధ్యాయులు, ఆర్ఐ రామారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14 లక్షల రూపాయలతో ఆర్టీసీ బస్టాండ్‌లో

# అభివృద్ధి పనులు పరిశీలించిన డిఎం రమేష్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని మాల్ బస్టాండ్ రూపు రేఖలు మారనున్నాయి. బస్టాండ్ ఆవరణలో ఉన్న మట్టి రోడ్డును 14 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ ఆర్టిసి డిఎం రమేష్ పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పాశ, బస్టాండ్ సమీపంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని వెంటనే అధికారులు చర్య తీసుకోవాలని ఆయన కోరారు. బస్టాండ్‌లోపట నుండి పైప్‌లైన్ ద్వారా మురుగు నీరు బయటకు పంపాలని ఆయన సూచించారు. డి.ఈ.అంజయ్య, ఏ ఈ అశోక్, కంట్రోలర్, కాంగ్రెస్ యూత్ నాయకులు రషీద్, అజార్ తదితరులు ఉన్నారు.

# రూ.3 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో ఎస్టీ, ఎస్డి, ఎఫ్ నిధుల నుండి మూడు కోట్ల రూపాయల నిధులతో ముసి ఒడ్డు తండా నుంచి రామకృష్ణ తండా వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతంచిన్న వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.